## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**-ఎంఈఓ తారా సింగ్**

**నర్సాపూర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
విద్యార్థులందరూ చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని మండల విద్యాధికారి తారా సింగ్ అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని డాన్‌బాస్కో పాఠశాలలో స్పోర్ట్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ తారాసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ తారా సింగ్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు. క్రీడలతో మానసిక ప్రశాంతత కలిగి శ్రద్ధతో చదివితే ఉత్తమ ఫలితాలు లభించే అవకాశాలు ఉంటాయన్నారు. దీంతో జీవితంలో పైచదువులు చదివి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదుగుతారని ఆయన సూచించారు. ఈపాఠశాలలో స్పోర్ట్‌మీట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నర్సిరెడ్డి, కరస్పాండెంట్ యశ్వంత్ రెడ్డి, ప్రిన్సిపల్ మేఘనతో పాటు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## సిఎం కప్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని

**వెల్దుర్తి, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
మాసాయిపేట మండల కేంద్రం నుండి ఈనెల 31 నుండి జనవరి 2వ తేదీ వరకు వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి సిఎంకప్ అథ్లెటిక్స్ పోటీలకు మెదక్‌జిల్లా జట్టులో మాసాయిపేట ఉన్నతపాఠశాలకు చెందిన రామాంతాపూర్ విద్యార్థిని శ్రీనిధి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మపురి తెలిపారు. రాష్ట్రప్రభుత్వం, తెలంగాణరాష్ట్ర క్రీడాప్రాధికారసంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న సిఎం కప్-2024లో భాగంగా జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సబ్‌జూనియర్ విభాగంలో ట్రయత్లాన్ పోటీలలో శ్రీనిధి జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచి బంగారుపతకం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రీనిధికి మెడల్, ప్రశంసాపత్రం, రాష్ట్రస్థాయి పోటీలలో రాణించడానికి అవసరమైన షూస్ (స్పైక్స్) పాఠశాల తరపున అందజేసినట్లు తెలిపారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయడానికి రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు శ్యామ్‌సుందర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు నిజాయితీగా విధులు నిర్వహించాలి

**-సిపి డాక్టర్ అనురాధ**



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న సిపి డా॥అనురాధ

**సిద్ధిపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రతి అధికారి నిజాయితీగా విధులు నిర్వహించాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖాపరంగా చర్యలు తప్పవని సిపి డాక్టర్ అనురాధ హెచ్చరించారు. సిపి కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న కేసులపై పోలీసు అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించి మాట్లాడారు. గంజాయి, ఇతర మత్తుపదార్థాలు, పేకాట, జూదం, తదితర వాటిపై ప్రత్యేకనిఘా ఏర్పాటుచేసి ఉక్కుపాదంతో అణిచివేయాలన్నారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలన్నారు. డయల్ 100నుంచి కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటనాస్థలానికి చేరుకోవాలన్నారు. 2023లో పెండింగ్‌లో ఉన్న కేసులను అన్నికోణాలల్లో పరిశోధనచేసి కేసులు ఫైనల్‌చేయాలని ఆదేశించారు. బాలికలు, మహిళలు తప్పిపోయినట్లు దరఖాస్తు రాగానే వెంటనే కేసు నమోదుచేసి పరిశోధన ప్రారంభించాలన్నారు. మిస్సింగ్‌కేసులలో ఎలాంటి అలసత్వం వహించొద్దన్నారు. నాన్ బెయిలబుల్ వారెంట్ సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలన్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్షాసమావేశంలో పోలీసు అధికారులు మధు, సతీష్, పురుషోత్తంరెడ్డి, కిరణ్, రామకృష్ణ, కమలాకర్, వాసుదేవరావు, విద్యాసాగర్, శీను, శ్రీనివాస్, లతీఫ్, సైదా, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతో మానసికనఆరోగ్యం



ధ్యాన దినోత్సవంలో మాట్లాడుతున్న దృశ్యం

**సిద్ధిపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:**
తీవ్రమైన ఒత్తిడి..ఆందోళనలు.. ఉరుకుల పరుగుల నేటీ జీవన విధానంలో ధ్యాన్యం చేయడం వలన మానసిక ఆరోగ్యం కలుగుతుందని హరేరామ హరేకృష్ణ ఇస్కాన్ ఫౌండేషన్ ప్రతినిధి రంగతేర్థాస్ ప్రభుజీ అన్నారు. జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్‌లో అదియోగి పరమేశ్వర ఫౌండేషన్, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థల ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా రంగతేర్థాదాస్‌ప్రభుజీ, అదియోగి పరమేశ్వర ఫౌండేషన్ అధ్యక్షులు ప్రభుదాస్, ప్రధాన యోగా శిక్షకులు బొజ్జ అశోక్, పెద్ది మనోహర్‌లు యోగ, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ధాన్యం చేయించారు. అనంతరం ధ్యానం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. సనాతన ధర్మ పరిరక్షణ హిందూధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు కృష్ణమూర్తి, రాజేంద్రప్రసాద్, సురేష్, అభ్యాసకులు రవికుమార్, శ్రీహరి, తిప్పర్తి భాస్కరచారి, రమేష్, నాగరాజు, శివకుమార్, రాము, లక్ష్మీనారాయణ, లావ్యణరెడ్డి, లావణ్య, పద్మజ, గీతదేవి, వాణిశ్రీ, గీత, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



గురుకుల పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
నేడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటనలో భాగంగా మండల కేంద్రమైన కొల్చారంగ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులతో మాట్లాడనున్నారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను శనివారం జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన దృష్ట్యా విద్యాలయంలో అన్ని ఏర్పాట్లుచేయాలని అధికారులను ఆదేశించారు. విద్యాలయంలో వంటగది, భోజనశాల, గ్రంథాలయం, డయాస్‌లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ గఫార్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి, ప్రిన్సిపల్, ఏపీఓ మైపాల్ రెడ్డి, ఆయాశాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు వినతి

**నర్సాపూర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వార్డులో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్లసర్వేను పూర్తిచేయాలని బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, 5వవార్డు కౌన్సిలర్ సంగసాని సురేష్‌లు నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావుకు, అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వవార్డును ఇందిరమ్మ ఇళ్ల సర్వే కోసం పైలట్ ప్రాజెక్టుగా తీసుకుందన్నారు. ఈమేరకు సర్వే అధికారులు ఈవార్డులో సగంవరకు ఇళ్లు లేని నిరుపేదలను సర్వే చేయగా ఇంకా సగంవరకు సర్వే మిగిలిపోయిందన్నారు. ఈమేరకు 5వవార్డులో మిగిలిపోయిన ఇళ్ల సర్వేను పూర్తిచేయాలని బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, 5వవార్డు కౌన్సిలర్ సంగసాని సురేష్‌లు కోరారు.

# ఉపరాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేయాలి

**-సిఎస్ శాంతి కుమారి**

**సంగారెడ్డి, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
ఈనెల 25వ తేదీన కౌడిపల్లి మండలం తునికిలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగే కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి హాజరు కానున్నారని, పర్యటన కోసం అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సిఎస్ శాంతి కుమారి జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డిలతో మాట్లాడారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటన మధ్యాహ్నం 2:15 గంటల నుంచి సాయంత్రం 4:15గంటల వరకు రెండుగంటల పాటు మెదక్‌జిల్లాలో ఉంటుందని, ఈకార్యక్రమానికి పోలీసు, వైద్య, ఆర్ అండ్ బి, ఇతరశాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, డయాస్‌ను అలంకరిస్తామన్నమని, కృషి విజ్ఞాన కేంద్రంలో ఉపరాష్ట్రపతి ఆర్గానిక్ వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తారని, ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్న రైతులతో నేరుగా మాట్లాడతారని, అత్యవసర వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని కలెక్టర్ సిఎస్ శాంతి కుమారికి వివరించారు. జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటనకు పటిష్ఠమైన భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సిఎస్‌కు వివరించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఇతర అధికారులు

# భక్తుల శాశ్వత సౌకర్యాలకు కృషి చేస్తాం

**-మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**



ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకుంటున్న మాజీఎమ్మెల్యే హన్మంతరావు

**పాపన్నపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
ఏడుపాయల వనదుర్గా భవానీమాతను దర్శించుకునేందుకు ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ పరిసరాల్లో శాశ్వతసౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు తనవంతు కృషి చేస్తానని మెదక్ మాజీఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం ఏడుపాయల వనదుర్గా భవానీమాత ఆలయాన్ని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 25వ తారీఖున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలయాన్ని దర్శించుకునేందుకు వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ పరిసరాలను, వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్ స్థలాలను పరిశీలించారు. ఈసందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి హాల్‌లో నిర్వహించిన సమీక్షాసమావేశంలో ఆలయచరిత్రలో మొట్టమొదటిసారి రాష్ట్ర ముఖ్యమంత్రి అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్నందున పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దసంఖ్యలో తరలిరావాలని, అందుకు తగు ఏర్పాట్లు చేయాలని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో మెదక్, దుబ్బాక, సిద్ధిపేట పార్టీ ఇంచార్జిలు ఆంజనేయులు, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, హరికృష్ణ, మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంతప్ప, మండలపార్టీ అధ్యక్షులు గోవింద్‌నాయక్, నాయకులు ప్రశాంత్‌రెడ్డి, సుప్రభాత్‌రావు, హఫీజ్ మొల్‌సాబ్, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్, వెంకటరమణ, మాజీ ఏడుపాయల చైర్మన్లు నర్సింలు గౌడ్, పర్వ నర్సింలు, వెంకటేశ్వర్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, కిష్టయ్య, గౌస్, భరత్‌గౌడ్, విఠల్, ఆకుల శ్రీనివాస్, రాము, బాబర్, మల్లన్న, మెదక్ డిఎస్‌పి ప్రసన్నకుమార్, రూరల్ సిఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌ఐలు శ్రీనివాస్‌గౌడ్, గౌస్, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ పాండు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రిన్సిపాల్ మాకొద్దు

**జోగిపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
తమ ప్రిన్సిపాల్‌ను వెంటనే మార్చాలని, ప్రిన్సిపాల్ వైఖరితో తాము ఇబ్బందులు పడుతున్నామంటూ అందోలులోని సాంఘికసంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు శనివారం ధర్నా చేశారు. ప్రిన్సిపాల్‌ను మారిస్తేనే తమ ఇబ్బందులు తొలగుతాయని, లేదంటే తాము వెట్టిచాకిరీ చేయాల్సి వస్తుందంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తంచేస్తూ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులు ధర్నాచేస్తున్న విషయం తెలుసుకున్న ఆర్డీవో పాండు, తహశీల్దారు విష్ణుసాగర్, డిప్యూటి తహసీల్దారు మధుకర్ రెడ్డిలు అక్కడకు చేరుకుని విద్యార్థులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ విద్యార్థులు ప్రిన్సిపాల్ వైఖరిపై అధికారులకు ఫిర్యాదులు చేస్తూ ధర్నా విరమించడానికి నిరాకరించారు. అయితే విద్యార్థుల సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని అధికారులు చాలాసేపు విద్యార్థులను సముదాయించటంతో గేటు బయటనుంచి పాఠశాలలోపలికి విద్యార్థులు వచ్చారు. ఈవిషయం జిల్లాకలెక్టర్ వల్లూరి క్రాంతి దృష్టికి వెళ్లడంతో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్‌ను పాఠశాలకు పంపింది. ఈమేరకు పాఠశాలకు చేరుకున్న అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటున్న అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్

# అమిత్ షా రాజీనామా చేయాల్సిందే

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



సంగారెడ్డిర్యాలీలో మాట్లాడుతున్న జగ్గారెడ్డి

**సంగారెడ్డి బ్యూరో డిసెంబరు 21, ప్రభాతవార్త:**
అంబేద్కర్‌ను అవమానపరిచిన అమిత్ షా రాజీనామా చేయాల్సిందేనని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. జగ్గారెడ్డి ఆధ్వర్యంలో శనివారం సంగారెడ్డిలో ఐబి నుండి పాతబస్టాండ్ అంబేద్కర్‌విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రేస్‌పార్టీ అంబేద్కర్ కు అపూర్వమైన గౌరవం ఇచ్చి, గొప్ప మేధావిగా గుర్తిస్తే, బిజెపి అవమాన పరుస్తుందని ఆరోపించారు. అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్ అయిందని కేంద్ర హోమ్‌శాఖమంత్రి అమిత్‌షా అనడం అత్యంత బాధ్యతారాహిత్యమని అన్నారు. ఈరోజు మోడీ, అమిత్‌షాలు ప్రధానిగా, హోమ్‌శాఖమంత్రిగా పనిచేస్తున్నారంటే అంబేద్కర్ దయ వల్లనేనని గుర్తుచేశారు. అంబేద్కర్‌జపం కాదు దేవుడిజపం చేసుకొమ్మని అమిత్‌షా అనడం బిజెపి అహంకారపు రాజకీయాలకు పరాకాష్ఠని. బిజెపి రాజ్యాంగాన్ని మార్చేసి నియంతృత్వ రాజకీయాలు చేయాలని చూస్తున్నదని, అంబేద్కర్, నెహ్రూ, మహాత్మాగాంధీల చరిత్రను, వారి త్యాగాలను నేటితరానికి తెలియకుండా చేయాలని, చరిత్రను మార్చేసి కుట్రచేస్తున్నారని ఆరోపించారు. ఈవిషయంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాహుల్‌గాంధీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారని అన్నారు. రాహుల్‌గాంధీ రాజ్యాంగం గురించి అంబేద్కర్ గురించి ప్రజలకు వివరిస్తుంటే బిజెపి భయపడుతుందన్నారు. అందుకే బిజెపి రాహుల్‌గాంధీని అడ్డుకొని అణచివేసే కుట్ర చేస్తుందన్నారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రదర్శిస్తుంటే బిజెపి ఎందుకు భయపడుతుందని ప్రశ్నించారు. బిజెపి అంబేద్కర్‌ను అవమాన పరచడమే కాకుండా ప్రజలను తప్పుదోవపట్టించే విధంగా మాట్లాడుతుందన్నారు. అంబేద్కర్‌ను అవమానపరిచిన అమిత్‌షా రాజీనామా చేయాల్సిందేనని, అందుకు రాహుల్‌గాంధీ పోరాటంచేస్తోంటే పార్లమెంట్ సాక్షిగా ఆయనపై బిజెపినాయకులు భౌతికదాడులు చేయడం హేయమైన చర్య అని, దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాహుల్‌గాంధీ చేస్తున్న పోరాటానికి దేశం యావత్తు అండగా ఉంటుంది అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు తోపాజి అనంతకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభం ఎక్కి యువకుడి హల్చల్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
సంగారెడ్డి పట్టణంలోని విద్యుత్ కార్యాలయం వద్దగల విద్యుత్‌స్తంభాన్ని ఎక్కి శనివారం ఓ యువకుడు హల్చల్‌చేశాడు. సంగారెడ్డి పట్టణం లోని రాజంపేట కాలనీకి చెందిన వెంకట్ అనే యువకుడు శనివారం ఉదయం విద్యుత్‌స్తంభం ఎక్కి హల్చల్‌చేశాడు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని యువకుని కింద దిగేందుకు నచ్చచెప్పారు. సంగారెడ్డి మాజీఎమ్మెల్యే జగ్గారెడ్డి వచ్చేంతవరకు తాను విద్యుత్‌స్తంభం దిగనని, ఇక్కడే ఉండి ప్రాణాలు తీసుకుంటానని హెచ్చరించాడు. సంగారెడ్డి డిఎస్‌పి సత్తయ్యగౌడ్ మైక్‌ద్వారా యువకునికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఇంతలో అక్కడికి వచ్చిన జగ్గారెడ్డిని చూసి యువకుడు స్తంభం పైనుంచి కిందికిదిగాడు. దీనితో పోలీసులు ఇతరసిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. తమ కుటుంబసమస్యల వలనే విద్యుత్‌స్తంభం ఎక్కానని తనసమస్యను పరిష్కరించాలని యువకుడు డిమాండ్‌చేశాడు. యువకుని సమస్యను పరిష్కరిస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం పోలీసులు అతన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



విద్యుత్ స్తంభం ఎక్కిన వెంకట్

## గిరిజన బిడ్డలకు దక్కిన అపూర్వ గౌరవం

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
వివిధ రాష్ట్రాల సంస్కృతీసంప్రదాయాలు, విలువలు అందరికీ విస్తరించాలన్న ఉద్దేశంతో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో నేషనల్ బాలరంగ్ ఫెస్టివల్‌ను డిసెంబర్ 21,22 తేదీలలో నిర్వహించడం జరిగింది. ఈ సాంస్కృతిక వేడుకకు తెలంగాణ రాష్ట్రం నుండి మెదక్‌జిల్లా పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు గిరిజన సంప్రదాయాన్ని నృత్యరూపంలో ప్రదర్శించారు. చక్కని వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఎలాంటి రికార్డింగ్‌ను వాడకుండా విద్యార్థులే వాయిద్యాలను వాయిస్తూ సేవాలాల్ పాటపాడుతూ తీజ్‌పండుగ ప్రాశస్త్యాన్ని ప్రదర్శించారు. మొత్తం 29 రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. వారి వెంట రాష్ట్ర కల్చరల్ కో-ఆర్డినేటర్ గిరి, ఈనృత్యానికి కొరియోగ్రఫీ చేసిన తెలుగు ఉపాధ్యాయులు అంజాగౌడ్, ఉపాధ్యాయులు కృష్ణ కాంత్, ఇందిరలు ఉన్నారు. జాతీయస్థాయిలో నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్, ఏఎంవో సుదర్శన మూర్తి, మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, మండల విద్యాభిమానులు అభినందించారు.

## శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ఫ్లాగ్‌మార్చ్



గజ్వేల్ పట్టణంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

**గజ్వేల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
భారత హోం మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సిఆర్‌పిఎఫ్‌లో ఒక భాగమైన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో శనివారం గజ్వేల్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. దేశంలో ఉన్న ఏరాష్ట్రంలో అయినా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు, మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపుచేయడం కోసం ఇలాంటి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సిద్ధిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాలమేరకు గజ్వేల్‌పట్టణంలో ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గజ్వేల్ సిఐ సైదా తెలిపారు. ప్రజలకు మేమున్నామంటూ భరోసా కల్పించడం కోసమే ఈ ఫ్లాగ్‌మార్చ్ అన్నారు. ఈకార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టిపి బగేల్, సిఐలు హరిబాబు, మల్లేశ్వరరావు, తొగుల సిఐ లతీఫ్, గజ్వేల్ ఎస్ఐలు యాదవరెడ్డి, శంకర్, ఆర్ఎఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది సుమారు 84 మంది పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకు ఆహ్వానపత్రిక అందజేత



మంత్రి పొన్నంకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న అయ్యప్ప గురుస్వాములు

**గజ్వేల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
గజ్వేల్ పట్టణానికి చెందిన అయ్యప్ప గురుస్వాములు గాడిపల్లి శ్రీనివాస్, లగిశెట్టి దుర్గలు ఈనెల 25వ తేదీన గజ్వేల్ పట్టణంలో మండల పూజ మరియు పదునెట్టాంబడి పూజ 18వ సారి నిర్వహిస్తుండగా శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. పూజా కార్యక్రమాలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కో-ఆప్షన్ సభ్యుడు గంగిశెట్టి రాజు, చెప్యాల శేఖర్ తదితరులు ఉన్నారు.

## తెల్లాపూర్‌లో ఉచిత వైద్యశిబిరం




బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**రామచంద్రాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో హైదరాబాద్‌లోని ఏఐజి ఆసుపత్రి, గ్రాన్యూల్స్ ఇండియా, తేనావారి ఆధ్వర్యంలో తెల్లాపూర్ మున్సిపల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంప్‌ను అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మున్సిపల్ శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న 40 సంవత్సరాల వయసు దాటిన మహిళలకు పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఏఐజి హెచ్ఓడి పజ్జ చిగురుపాటి మాట్లాడుతూ క్యాన్సర్ అని తేలితే యుసి బ్రెస్ట్ ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య సదుపాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఏఐజి ఆసుపత్రి టీం అమిత్‌కుమార్ చౌదరి, అశోక్ ప్రధాన్, త్యాగరాజన్, తేనా అధ్యక్షులు రమణ, కో-ఆర్డినేటర్, మున్సిపల్ డిఈఈ సత్యనారాయణ, ఏఈఈ సాయి మౌనిక, ఆర్ఓ వెంకటరామయ్య, మేనేజర్ అఖిల్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ నవోద్, మహిళ వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కంపెనీకి వెళ్లిన వ్యక్తి అదృశ్యం

**శివ్వంపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త:**
కంపెనీకి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దొంతి గ్రామానికి చెందిన మునిగే దినేష్‌రెడ్డి(25) ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తుండేవాడు. రోజు లాగానే ఈనెల 19న ఉదయం 9గంటల సమయంలో తన బైకుపై కంపెనీకి వెళ్లాడు. కంపెనీకి వెళ్లి తిరిగి సాయంత్రమైనా ఇంటికి రాలేదు చుట్టుపక్కల వెతికిన బంధువుల వద్దకు వెళ్లి వెతికినా అతని ఆచూకీ లభించలేదు. ఈవిషయంపై అతని తండ్రి మునిగే తిరుపతిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

**-గజ్వేల్ ఏఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి**



నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న జగదేవ్‌పూర్ సీనియర్ జర్నలిస్టులు

**జగదేవ్‌పూర్, డిసెంబరు 21 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను జర్నలిస్టులు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి అన్నారు. జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. అదేవిధంగా జగదేవ్‌పూర్ సీనియర్ జర్నలిస్టులు నాటి నుండి నేటి వరకు సమాజ స్థితిగతులపై ప్రజలను చైతన్యవంతులను చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ తమ వృత్తికి మంచి గుర్తింపును తీసుకువచ్చారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న మంచి కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యేవిధంగా ప్రచురించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బాలేషంగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, జగదేవ్‌పూర్ తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్, మాజీ కొండపోచమ్మ చైర్మన్ బత్తుల మల్లేశం, సీనియర్ జర్నలిస్టులు నర్సింలు, కృష్ణ, బాల్‌నర్సయ్య, పరమేశ్వర్, పరశురాం, బలరాం, శ్రీకాంత్, బాలకృష్ణారెడ్డి, బరిగె నర్సింలు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు అమర రాము, గాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటస్వామి, గుబ్బ శ్రీనివాస్‌రావు, వెంకటేశం, శ్రీరామ్, సత్తి, ఐలయ్య, వెంకట్, చిరంజీవి పాల్గొన్నారు.

## రాయిలాపూర్‌లో నీటి ఎద్దడి నివారణకు కృషి



వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు

**రామాయంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ఆదేశాలతో రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామంలో నీటి ఎద్దడి నివారణ కోసం బోరువేసి మోటారు బిగించడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకుగారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. అయితే ఇటీవల మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు గ్రామంలో పర్యటించిన సందర్భంగా గ్రామస్తులు నీటి ఎద్దడి విషయమై ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి బోరు వేసి మోటారు బిగించడం జరిగిందని తెలిపారు. గ్రామలో త్రాగునీటి సమస్య ఉందని మైనంపల్లి హన్మంతరావుకు తెలుపగా వెంటనే స్పందించి తన స్వంత ఖర్చులతో బోర్ మోటర్ బిగించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చేసిన పనిని మరిచిపోమని ఎల్లవేళల రుణపడి ఉంటామని తెలిపారు. అయితే గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన కృషి చేసిన మైనంపల్లి హన్మంతరావుకు ఆగ్రామ మాజీ ఎంపిటీసీ, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు పొడేండ్ల లక్ష్మణ్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు, టై. బెల్టుల పంపిణీ

**నంగునూర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపూర్‌లో పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు, టై, బెల్టులను గ్రామ యువకులు అందించారు. శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సమావేశం పాఠశాల హెచ్‌ఎం సింగాభట్టు రామరాజు అధ్యక్షతన నిర్వహించారు. కిచెన్ గార్డెన్, అందమైన చేతిరాత పుస్తకాలు, క్రీడా దుస్తులు, టై. బెల్టు, గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ప్రభాకర్‌రావు, కెనరా బ్యాంకు మేనేజర్ రాజు, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, రజనీకాంత్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్భాగాంధీ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి



**మిరుదొడ్డి, డిసెంబరు 21, ప్రభాతవార్త :** మిరుదొడ్డి కస్తూర్భాగాంధీ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు సూకూరి లింగం, వల్లాల సత్యానారాయణ, గొట్టం బైరయ్య ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నాణ్యమైన భోజనం అందించడం లేదని అధికారులకు విన్నవించిన ఫలితం శూన్యమన్నారు. ఇప్పటికైనా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మల్లేశం, మురళి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలకు పోషకాహారం ఇవ్వడంతో అభివృద్ధిపెరుగుతుంది

**మిరుదొడ్డి, డిసెంబరు 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాసులాబాద్ ప్రాథమిక పాఠశాలలో ఆహారోత్సవంలో భాగంగా శనివారం ఫుడ్ ఫెస్టవల్ కార్యక్రమంనిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులసమావేశం ఎజెండాలో భాగంగా తల్లిదండ్రులు రకరకాల ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం విఠల్ మాట్లాడుతూ చిన్న పిల్లలకు సరైనా పోషకాహారం ఇవ్వడం వలన పిల్లల్లో శారీరక, మానసిక అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అమ్మఆదర్శపాఠశాలకమిటీ అధ్యక్షురాలు గంగమని, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, కృష్ణమూర్తి, శివకుమార్, విద్యాప్రకాష్, రామచంద్రం, విద్యార్థులు, తల్లిదండ్రులు ు పాల్గొన్నారు.

## సిపిఎం నాల్గో మహాసభలను విజయవంతం చేద్దాం

**జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి**

**కొమురవెల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త :** సీపీఎం రాష్ట్ర నాల్గో మహాసభలు 2025 జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం బద్దిపడగ కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మహాసభలలో రాష్ట్రంలోని ఆర్థిక, సామాజిక అంశాలు కార్మికులు, కర్షకులు, పేదలు, మహిళలు, ఉద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. కాంగ్రెస్ సర్కారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాలయాపన చేస్తుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఎం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. సంగారెడ్డిలో నిర్వహించే మహాసభలకు కార్మికులు, కర్షకులు, యువకులు, ఉద్యోగులు, మహిళలు, ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్తిరెడ్డి, తాడూరి రవీందర్, శారద, ఇస్తారి, సాయిలు, వరలక్ష్మి, నరసవ్వ, యాదయ్య, రవీందర్, యాదగిరి, బాలరాజు, భిక్షపతి, చక్రపాణి, బాలస్వామి, నరేష్, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన మెగా వైద్య ఆరోగ్య శిబిరం



ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**రామాయంపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, రామాయంపేట లయన్స్ క్లబ్ ఆఫ్ (స్నేహబందు), లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నాడు కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని తాండూరు గ్రామంలో మెగా వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. అయితే తాండూరు గ్రామనికి చెందిన అడ్వకేట్ భూమా రవికుమార్‌గౌడ్ హెల్త్ క్యాంపు చైర్‌పర్సన్ పులిసె దామోదర్‌రావును కలిసి తమ గ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కాగా గ్రామంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలునిర్వహించుకున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించకున్న నిర్వ హించుకున్న వారికి ఉచితంగా మేడ్చల్ మెడిసిటీ హాస్పిటల్ యాజమాన్యం మందులను పంపిణీ చేసింది. ఆపరేషన్లు అవసరం ఉన్న వారిని సోమవారం ప్రత్యేక వాహనములో ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా చేస్తామని దామోదర్‌రావు తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ శాఖ చైర్మెన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ పి. లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సేవల గురించి వివరించారు. మారుమూల గ్రామాల్లో రక్తదాన శిబిరాలు, మెగా వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ టి. సుభాష్‌చంద్రబోస్, కోశాధికారి డి.జి. శ్రీనివాస్‌శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు లయన్ వి. సతీష్‌రావు, నాగిరెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి డి.టి.కిష్టయ్య, మాజీ ఎంపీపీ వెంకన్న, నాయకులు సంజీవులు, మోహన్‌రావు, అహ్మద్, చింటూ, మాదాసు నందు, సంగయ్య, దుర్గం సాయిలు, యువ నాయకుడు సన్నీ, నాగమయ్య, సత్యనారాయణ, మదు, వేణు కల్ల మొదలగువారు పాల్గొని శిబిరంలో సేవలందించారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు



:విజేతలకు బహుమతి అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేటఅర్బన్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్ శ్రీవాణి స్కూల్‌లో శనివారం శ్రీనివాస రామానుజన్‌జన్మదినవేడుకలనుఘనంగా నిర్వహించారు. మ్యాథమెటిక్స్ డే సందర్భంగా విద్యార్థులకు గణిత శాస్త్రంలో పలు అంశాలపైన పరీక్ష పోటీలు నిర్వహించారు. విజేతలు శివనందిని, నిహారిక, హిమవర్ధన్, మనోజ్ఞ, విఘ్నేష్, వైష్ణవి, హర్షిత, అనన్య విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను పాఠశాల డైరెక్టర్ సత్యం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కంప్యూటర్ యుగంలో గణితం ఎంతగానో ప్రాముఖ్యత కలిగి ఉంటుందన్నారు. గణితం ప్రతి ఒక్కరికి నిత్యజీవితంలో ఉపయోగపడుతుందన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** గణిత శాస్త్రంలో కొత్త సూత్రాలను నేర్పిన శ్రీనివాస్ రామానుజన్ గణిత మేధావి అని తాసిల్దార్ మండలం అన్నారు. శనివారం శ్రీనివాస రామానుజన్ 137వ జయంతి వేడుకలను చిన్న శంకరంపేట పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పులమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల నిర్వహించిన సీఎం కప్ లో జిల్లా స్థాయిలో 100 మీటర్ల పరుగు పందెంలో రెండవ బహుమతి శ్రీవల్లి, బ్యాట్మెంటన్ మొదటి బహుమతి శ్రీవల్లి, మిన్ను కుమారి జావలిన్ త్రో, మొదటి బహుమతి వైశాలి పిడి బసవరాజ్, ప్రిన్సిపాల్ వాణి కుమారిని ఆయన అభినందించారు.

## విద్యార్థులు, యువత మత్తు పదార్థాల వైపు వెళ్ళవద్దు

**-గజ్వేల్ సిఐ సైదా**





సమావేశంలో మాట్లాడుతున్న గజ్వేల్ సిఐ సైదా

**గజ్వేల్, డిసెంబరు 21 (ప్రభాతవార్త):** విద్యార్థులు, యువత సరదా గురించి మత్తు పదార్థాల వైపు వెళ్ళి జీవితం నాశనం చేసుకోవద్దని గజ్వేల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సైదా సూచించారు. శనివారం ఇన్‌స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సైదా మాట్లాడుతూ మత్తు పదార్థాలను వ్యతిరేకిద్దాం, బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని, జిల్లాలో మత్తు పదార్థాలకు బానిస అవుతున్న విద్యార్థులు వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరేవిధంగా చదువును కొనసాగించాలన్నారు. మత్తు పదార్థాల పేరిట వ్యాపారాలు చేసే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థలలో డ్రగ్స్ వినియోగ, విక్రయాలను పూర్తి స్థాయిలో అరికట్టాలి, మాదకద్రవ్యాల వినియోగంపై ప్రాథమిక విచారణ చాలా ముఖ్యమని, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో మరియు మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించడంలో పాఠశాల సిబ్బంది, ఇతర సామాజిక సంఘాలు ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. ఇన్‌స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్ వినోద్, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి స్వామి, కార్యదర్శి వెంకట్, విజయ్, నరేష్, సుధాకర్, సభ్యులు రవి, సాయిబాబా, లక్ష్మణ్, విజయ్, రాజు, కోటేష్, అశోక్ పాల్గొన్నారు.

### కొడకండ్ల పాఠశాలలో ఫుడ్ ఫెస్ట్

**గజ్వేల్, డిసెంబరు 21 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం కొడకండ్ల ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్ ఫెస్ట్‌ను నిర్వహించగా విద్యార్థులు ఆహార పదార్థాలను తయారుచేసుకొని పాఠశాలకు తీసుకురావడం జరిగింది. ప్రాజెక్ట్ వర్క్ కింద విద్యార్థులు సర్వపిండి, చపాతీ, ఉప్మా, నువ్వుల లడ్డూలు, మక్క గారెలు, పులిహోర, ఇడ్లీలు, బోండాలు, పల్లిపట్టీలు వివిధ రకాల పదార్థాలను తీసుకువచ్చి ప్రదర్శించారు. ఆహార పదార్థాలలో ఉండే విటమిన్లు, పిండి పదార్థాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మదునాల శ్రీనివాస్, వివో కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి నివాసిత పూరి గుడిసె దగ్ధం

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** వంట గ్యాస్ సిలిండర్ పేలి నివాసిత పూరి గుడిసె దగ్ధమైన సంఘటన మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధి ఎస్ కొండాపూర్ పంచాయతీ పేట తండాలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. తండాకు చెందినరాములు అతని కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి భోజనం చేసి ఇంట్లో నిద్రపోతున్న సమయంలో ఒక్కసారి సిలిండర్ నుంచి మంటలు వ్యాపించడంతో ఆ సిలిండర్ పేలిపూరి గుడిసె దగ్ధమైంది. అగ్గిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటల్ని ఆర్పివేశారు. బీరువాలోని 3.60 లక్షలు రూపాయల నగదుబంగారం దుస్తులు నిత్యావసరసరుకులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆర్ఐరాజు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## ప్రాణం తీసిన చేపల వేట..

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటమునిగి యువకుడు మృతి చెందిన సంఘటన చిన్న శంకరంపేట మండల పరిధి చెన్నైపల్లి లో శనివారం చోటుచేసుకుంది. చిన్నశంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇదే గ్రామానికి చెందిన గురుపాదం (30), వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శుక్రవారం ఉదయం గ్రామ శివారులోని కిష్టం కుంటలో చేపల వేటకు వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్ళాడు రాత్రి అయిన గురుపాదం ఇంటికి తిరిగి రాక పోవడంతో కంగారుపడ్డ కుటుంబ సభ్యులు కుంట వద్ద గాలించగా నీటిలో గురుపాదం మృద్దేహంను గుర్తించారు. ప్రమాదవశాత్తు గురుపాదం నీటిలో మృతి చెందాడని భార్య రాధా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ తెలిపారు.

## గవర్నర్ పర్యటనకు విద్యార్థినులతో పనులు

**కొల్చారం, డిసెంబరు21 ప్రభాతవార్త:** వెంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చింది అన్నట్లుగా ఉంది కొల్చారం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అధికారుల పనితీరు. నేడు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, 25న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కొల్చారంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొననున్నారు. అందుకు అనుగుణంగా గత రెండు రోజులుగా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. కాగా శనివారం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల సముదాయం ప్రధాన గేటుకు విద్యార్థినీలచే రంగులు వేయించారు. ఇది చూసిన పిల్లల తల్లదండ్రులు అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పౌష్టికాహారంతో ఆరోగ్యం పదిలం



బిజి వెంకటాపూర్ పాఠశాలలో పౌష్టికాహారాలను ప్రదర్శిస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, డిసెంబరు21 (ప్రభాతవార్త):** పౌష్టికాహారంతో విద్యార్థుల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని బిజి వెంకటాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జగదేవ్‌పూర్ మండల పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి బొద్దునాయక్ అన్నారు. శనివారం ప్రభుత్వ ఆదేశానుసారం బిజి వెంకటాపూర్ పాఠశాలలో తెలంగాణ ఆహార దినోత్సవాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పలు రకాల పోషకాలతో కూడిన ఆహార వంటకాలను తయారుచేసి విద్యార్థులతో ప్రదర్శించి వివిధ రకాల పోషకాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తదనంతరం తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బొద్దునాయక్ మాట్లాడుతూ చిన్న వయసులో పోషకాహార లోపం వాటిల్లితే రోగనిరోధక శక్తి తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తుమ్మ స్వప్న, పాఠశాల విద్యావలంటీర్ స్వరూప, హెల్త్ సూపర్వైజర్ కృష్ణవేణి, ఏఎన్‌ఎం సుజాత, అంగన్వాడీ టీచర్ మంగమ్మ, ఆశ కార్యకర్త సునీత, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు పోకల బాబు, చెక్కల సుధాకర్, నరేష్, భాగ్యలక్ష్మి, కవిత, మమత, భవాని, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూళ్ల పోచయ్య అన్నారు. మండల పరిధి బాగిర్తి పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన సుళ్ళ పోచయ్య క్రీడా దుస్తులను శనివారం అందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి మహేందర్ రెడ్డి, చంద్రశేఖర్లు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల జీతాలను వెంటనే చెల్లించాలి

**-గజ్వేల్ ఆర్డీఓకు వినతి**

**గజ్వేల్, డిసెంబరు 21 (ప్రభాతవార్త):** గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి పడ్డ ఆరు నెలల జీతాలను వెంటనే ఇవ్వాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించి ఆర్డీఓ చంద్రకళకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు జీతాలు అందక అప్పులు చేసి జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం చులకన భావంతో ఉందని, ఆరు నెలలు అయినా వేతనాలు విడుదల చేయకపోవడం ఏమిటని అన్నారు. జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు తమ పనులు చేయించుకుంటున్నారు తప్ప వేతనాల గురించి పట్టించుకోవడంలేదని వాపోయారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని వేతనాలు ఇవ్వాలని, లేనిచో విధులు బహిష్కరించి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకట్‌చారి, బాబురావు, ఎల్లం, కనకయ్య, మల్లేశం, నాగరాజు, స్వామి, చెన్నయ్య పాల్గొన్నారు.



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మాణిక్ యాదవ్

**అమీన్‌పూర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం అమీన్‌పూర్ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాణిక్ యాదవ్, టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి హై స్కూల్‌లో సైన్స్ ఫెయిర్



తాము రూపొందించిన ప్రదర్శనలతో విద్యార్థినిలు

**అమీన్‌పూర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ పట్టణ పరిధిలోని సాయి హై స్కూల్ పాఠశాల యాజమాన్యం శనివారం సైన్స్ ఫెయిర్ ప్రోగ్రామ్ నిర్వహించారు. సైన్స్ ఫెయిర్ అనేది విద్యార్థులకు సైన్స్ సంబంధిత ప్రాజెక్టుల ద్వారా తమ సృజనాత్మకతను, పరిజ్ఞానాన్ని ప్రదర్శించుకునే ఒక గొప్ప అవకాశం. విద్యార్థులు వివిధ విషయాలపై పరిశోధనలు, ప్రయోగాలు, ప్రదర్శనలు రూపొందించి ప్రదర్శిస్తారు. జీవన శ్రేణులు, జీవజాలం ఎలా పుడుతుంది, అది ఎలా ఎదుగుతుందో చూపించే ప్రదర్శనలను తయారు చేశారు. ప్రకృతిలోని వృక్షాలు, మృగాల జీవనములు అన్ని ఒక సమన్వయంతో కలిసి ఉంటాయి, విద్యార్థులు కాలుష్యాన్ని ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించే సాంకేతికతను గుర్తించి ఒక విజ్ఞాన ప్రదర్శన చేశారు. దీనిలో బాగా వారు సైక్లింగ్, పునర్వినియోగం సాంకేతికతలను చూపించారు. రెస్పిరేటరీ సిస్టం, దాని అర్థం, లంగ్స్ వంటి పదార్థాలు స్మోకింగ్, గుట్కా సాగర్ లాంటి చెడు పదార్థాలు, చెడు వస్తువులు తీసుకుంటే లంగ్స్, మనం ప్రమాదంలో పడటంఅనివిద్యార్థులురూపొందించిన మోడల్స్ అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా సాయి హై స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ యూకేజీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు విద్యార్థుల తల్లిదండ్రులను, ఇతర స్కూల్‌ల విద్యార్థులను అలరించాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ విద్యారంగంలో ముందు వరుసలో ఉండి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరారు.

## రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్ల తనిఖీలు

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్**



ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**కొల్చారం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్‌లు బందోబస్తు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. శనివారం మండల కేంద్రమైన కొల్చారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాట్లను పరిశీలించారు. గవర్నర్ పర్యటన రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. గవర్నర్ హైదరాబాద్‌కు బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, మెదక్ పట్టణ సీఐ నాగరాజు, ఎస్ఐ అమర్, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్, తహశీల్దార్ గఫార్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి, ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ధ్యానంతో ఆరోగ్యం కాపాడుకోవచ్చు

**-ఏపిఎం కిరణ్‌కుమార్**

**జగదేవ్‌పూర్, డిసెంబరు21 (ప్రభాతవార్త):** ధ్యానం వల్ల ఆరోగ్యం కాపాడుకోవచ్చని జగదేవ్‌పూర్ ఏపిఎం కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో మండలంలోని 30 గ్రామాల మహిళా సమాఖ్య అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నిర్వహణ, పొదుపులు, అప్పులు తదితర అంశాలపై చర్చించారు. తదనంతరం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సంఘాల సభ్యులకు ధ్యానం ఏ విధంగా చేయాలో నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు కావ్య, కార్యదర్శి షాహెద, కోశాధికారి రేణుక, ఉపాధ్యక్షులు శివలక్ష్మి, సహాయ కార్యదర్శి లక్ష్మి, వివిధ క్లస్టర్ల సిసిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న ఆవుల గోపాల్ రెడ్డి



ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న ఆవుల గోపాల్ రెడ్డి

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూస్తామని కమిటీ మెంబర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవులగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మండల పరిధి జంగరాయి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం నెల్లూరు, సిద్ధి రాములు, వడ్ల శ్రీశైలం, గ్రామపంచాయతీ కార్యదర్శి శైలజలు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

**ములుగు, డిసెంబరు 21 (ప్రభాతవార్త):** అనారోగ్యంతో బాధపడుతున్న ఓవ్యక్తి జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన ములుగు మండలం బహిలంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బహిలంపూర్ గ్రామానికి చెందిన దర్శనం సంపత్(46) అనే వ్యక్తి గత కొంత కాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందినా తగ్గలేదు. మూర్ఛ వ్యాధితో కుటుంబానికి భారం అవుతున్నానని జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు ములుగు పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య సరస్వతి, కుమారులు రాంచరణ్, రంజిత్, కూతురు అక్షయ ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సిర్గాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో ధ్యాన దినోత్సవం



సిర్గాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో ధాన్య దినోత్సవం జరుపుకుంటున్న విద్యార్థులు

**సిర్గాపూర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రపం ధ్యాన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం పాఠశాలలో ప్రార్థన అనంతరంమైదానంలో విద్యార్థులతోధ్యానం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎంఈఓ నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ మెడిటేషన్‌తో విద్యార్థులకు కలగే ప్రయోజనాలపై వివరించారు. ధాన్యం ద్వార మనసు ప్రశాంతంగా ఉంటుందని, ఫలితంగా తమ పనులను సులువుగా జరుపుకోవచ్చన్నారు. ప్రతినిత్యం ఉదయం కొంతసమయాన్ని ధ్యానానికి కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో పిడి సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు నిహారిక, మహేందర్, వర్రప్రకాష్, మధుకర్‌రెడ్డి, శ్రీరాం, సచిన్, పద్మావతి,లక్ష్మి,రమ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## బుధేరా ఎంపిపిఎస్‌లో గ్రంథాలయం ప్రారంభం



బుధేరా ఎంపిపిఎస్‌లో గ్రంథాలయంను ప్రారంభిస్తున్న ఎంఈఓ

**మునిపల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బుధేరా గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో శనివారం రూం టు రీడ్ సంస్థ గ్రంథాయాన్ని ఎంఈఓ భీమ్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ భీమ్‌సింగ్ మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి నిత్యం విద్యార్థులు సమయ సారణిని అనుసరించి గ్రంథాలయం పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. ఇన్స్‌ట్రాక్షన్, లైబ్రరీకి సంబంధించిన మెటీరియల్స్ గురించి డీ కొటబుల్ పుస్తకాలు 1వ తగరతి చదువుకుంటున్న చిన్నారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. డీ కోటబుల్ బుక్స్‌ను, పేరెంట్స్ క్యాలెండర్‌లను ఎంఈఓ భీమ్‌సింగ్ ఉపాధ్యాయులు, పోషకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్, ఉపాధ్యాయులు గోపా, అశోక్‌కుమార్, శ్రీలత, రూమ్ టు రీడ్ లిటరసీ ఫెసిలిటేటర్ సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి




క్రిస్మస్ వేడుకల్లో కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో శనివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించు క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి నియోజకవర్గ క్రైస్తవులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ అశోక్ చక్రవర్తి, ఆయా మండలాల తహసీల్దార్‌లు, అధికారులు, పాస్టర్లు, నాయకులు సామెల్, అమృత్, దేవదాస్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహేర్, పండరిరెడ్డి, ముంతాజ్ సేట్,శంకర్ ముదిరాజ్, నెహ్రూ నాయక్, కిషన్ నాయక్, వశయ్య, బండారి, సాయిలు, జైరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటకూరులో పంచాయితీ కార్మికుల ఆందోళన



మురుగు కాల్వలను శుభ్రం చేస్తున్న సఫాయి కార్మికులు

**చౌటకూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో పంచాయితీ కార్మికులు శనివారం ఆందోళన చేపట్టారు. గత మూడు నెలలుగా వేతనాలు లేక కుటుంబ సభ్యులతో అర్థాకలితో అలమటిస్తున్నామని సఫాయి కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 25వ తారీఖున క్రిస్మిస్ పండగను జరుపుకోవాల్సి ఉంటుందని, డబ్బులు లేకుంటే పండగను ఎలా జరుపుకోవాలని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తమకు రావాల్సిన 3 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం



గణిత దినోత్సవాన్ని జరుపుకుంటున్న కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు

**జహీరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** శ్రీనివాస రామానుజన్ జయంతిని పురష్కరించుకుని శనివారం పట్టణంలోని అల్లీపూర్‌లోని శ్రీ కృష్ణవేణి పాఠశాలలో గణిత దినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తితో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వెదిరే అశోక్‌రెడ్డి, ప్రిన్సిపల్ దినేష్ వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దర్గాను దర్శించుకున్న మాజీ మంత్రి

**జహీరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్ పట్టణంలో కొనసాగుతున్న హజ్రత్ మౌలానా మొయిజుద్దీన్ తుర్కీ ఉర్సు ఉత్సవాల్లో శనివారం మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గాకు చేరుకున్న మాజీ మంత్రిని ఉర్సు ఉత్సవ నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికారు. దర్గాకు దట్టీని కప్పి, పూలమాలలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఉర్సు ఉత్సవ కమిటి అధ్యక్షులు, మాజీ ఎంపిపి అధ్యక్షులు షౌకత్ అలీ, మంల కాంగ్రెస్ నాయకులు రామలింగారెడ్డి, నాయకులు షాకీర్ అలీ, కృశ్చికం కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# అంతారం జడ్పీహెచ్ఎస్‌లో విద్యావైజ్ఞానిక ప్రదర్శన



ఎంఎన్‌పి పి-2: విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో మాట్లాడుతున్న ఎంఈఓ భీమ్‌సింగ్

**మునిపల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంతారం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో గణిత దినోత్సవాన్ని పురస్క రించుకుని శనివారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వ హించారు. గణితానికి సంబ ంధించిన ప్రధాన కారణాంకాలు, సంయుక్త సంఖ్యలు, కారణాంక విభజన సంఖ్య కారణాం కాలను సూచిస్తూ విద్యార్థులు ప్రదర్శన నిర్వ హించారు. వృత్తాలకు సంబ ంధించిన వర్కింగ్ మోడల్స్, మోడల్స్, తెలుగు, హింధీ, ఆంగ్లంకు సంబంధించిన చార్ట్‌లను, పుస్తకాలను, జీవ భౌతిక శాస్త్రాలకు సంబంధించిన మోడల్స్ చూపరును ఆకట్టు కున్నాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి భీమ్‌సింగ్ మాట్లా డుతూ విద్యార్థులు చక్కటి ప్రదర్శనలు ప్రదర్శించారని, అందుకు ఉపాధ్యా యులు చేసినకృషి ఎనలేనిదిగా ఉందని కొనియాడారు. విద్యార్థులు మొబైల్ వినియోగాన్ని తగ్గించుకుని పుస్తక పఠనంపై శ్రద్ధ వహించా లన్నారు. 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు ముగిసేంత వరకు సెల్ ఫోన్, టివిలకు దూరంగా ఉండాలని, క్రమ శిక్షణతో ప్రణాళికబద్ధంగా విద్యను ఆర్జించి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రదర్శనలో ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులు అంద చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాబేర్ అలీ, పెద్ద చెల్మెద కాంప్లెక్ ప్రధానో పాధ్యాయులు నాగభూషణం,విద్యార్థులు,పోషకులు పాల్గొన్నారు.

# ప్రజలు శాంతి మార్గంలో నడవాలి

ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్‌రూరల్,డిసెంబరు21,ప్రభాతవార్త:** ప్రజలు యేసు చూపిన శాంతి మార్గంలోనడవాలని హుస్నాబాద్‌మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తిలు అన్నారు. శనివారం రోజున పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులతోకలసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ మనిషి శాంతి మార్గంలో నడవాలని కోరుకుంటూ లోక పాపాలను యేసు మోసుకెళ్లాడని చరిత్ర చెబుతోందన్నారు.ప్రజలందరూ ఆయన చూపిన శాంతి మార్గంలో నడిస్తే ఎంతటి సమస్యలనైనా జయించవచ్చన్నారు.ఇక పాఠశాల విషయానికి వస్తే గడిచిన 25 ఏండ్లుగా కుల,మతాలకు అతీతంగా చుట్టు పక్కగ్రామాలతో పాటు పట్టణంలో ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకొచ్చిందని కొనియాడారు.ఈ వేడుకల్లో విద్యార్థులు చేసిన విన్యాసాలు అందరిని అలరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు నళినిరవి,పద్మారవిందర్,సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్యతో పాటు ఉన్నారు.



ముందుస్తు క్రిస్మస్ వేడుకల దృశ్యం

# గిరిజన బిడ్డలకు దక్కిన అరుదైన గౌరవం

నేషనల్ బాల్‌రంగ్ ఫెస్టివల్‌లో మండల విద్యార్థులు




భోపాల్‌లో నేషనల్ రంగ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనలు ఇస్తున్న పాపన్నపేట విద్యార్థులు

**పాపన్నపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మధ్య ప్రదేశ్‌లోని భోపాల్‌లో నిర్వహిస్తున్న నేషనల్ రంగ్ ఫెస్టివల్‌లో మండల విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రదర్శనలు చేసి సత్తా చాటుతున్నారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోఆయారాష్ట్రాల సంస్కృతిసంప్రదాయాలు అందరికి విస్తరించాలన్న ఉద్దేశంలో ఈ నెల 21, 22వ తారీఖులలో ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు పాపన్నపేట విద్యార్థులు భోపాల్‌కు తరలివెళ్లిన విషయం పాఠకులకు విధితమే.

కార్యక్రమంలోరికార్డింగ్ పాటలను వినకుండా, విద్యార్థులే వాయిద్యాలను వాయిస్తూ, సేవాలాల్ పాటలు ఆలపిస్తూ తేజ్ పండగ ప్రాశస్త్యాన్ని ప్రదర్శించారు. చక్కని వేషాదారణతో విద్యార్థులు చూడచక్కగా ప్రదర్శన చేశారు. విద్యార్థులు గిరిజన సంప్ర దాయాన్నినృత్యరూపంలో ప్రదర్శించి అందిరితో శభాష్ అనిపించుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కల్చరల్ కో-ఆర్డినేటర్ గిరి, నృత్య కొరియోగ్రాఫర్, ఉపాధ్యాయులు అంజాగౌడ్, ఉపాధ్యాయులు కృష్ణకాంత్, ఇందరిలు ఉన్నారు.

## గ్యాస్ ఏజెన్సీల పై విచారణ జరిపించాలి

బిఎస్పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రవిందర్‌గౌడ్



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

**హుస్నాబాద్‌టౌన్,డిసెంబరు21,ప్రభాతవార్త** :హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలకు సంబందించిన ఇండెన్ గ్యాస్ ఏజెన్సీలపై అధికారులు సమగ్ర విచారణ జరిపించాలని బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ డిమాండ్ చేశారు.శనివారంరోజునపట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు పేద,మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా ఇవ్వాల్సి కనెక్షన్‌లకు రూ 2వేలు వసూళ్ల చేస్తున్నారని ఆరోపించారు.కార్యక్రమంలోనాయకులురాజు,శంకర్,సుధాకర్,హన్మంతు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

**హుస్నాబాద్‌టౌన్,డిసెంబరు21,ప్రభాతవార్త** : ఇటీవల హుస్నాబాద్‌లో జరిగిన సిఎం కప్ జిల్లా స్థాయి పోటీలలో హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ చెన్నూరి గంగాధర్ తెలిపారు.శనివారం రోజున కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్రస్థాయి గ్రూప్ సైక్లింగ్ పోటీలో కళాశాలకు చెందిన సిఈసి మొదటి సంవత్సరం విద్యార్థి బల్లు నిఖిల్, సింగిల్స్ పోటీలో ఎంపిసి మొదటి సంవత్సరం విద్యార్థి నీలి జశ్వంత్‌లు ప్రతిభ చూపి గోల్డ్‌మెడల్ సాధించగా వీరిని కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఈనెల 27న హైదరాబాద్ జరిగే పోటీలలో పాల్గొననున్నట్లు వివరించారు.అయితే గోల్డ్ మెడల్స్ సాధించిన తమ కళాశాల విద్యార్థులకు తనవంతు సహకారం అందిస్తానని ప్రకటించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

-మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్

**గజ్వేల్, డిసెంబరు 21 (ప్రభాతవార్త):** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్‌లు పేర్కొన్నారు. శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ బాలుర ప్రాథమికోన్నత పాఠశాలలో సిఎం కప్ సందర్భంగా శనివారం జిల్లా స్థాయి నెట్‌బాల్ కాంపిటిషన్ క్రీడలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా స్థాయిలో సిఎం కప్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. నెట్‌బాల్ పోటీల్లో బాలుర విభాగంలో ప్రథమ బహుమతి గజ్వేల్ రూరల్ జట్టు, ద్వితీయ బహుమతి రాయపోల్ మండలం జట్టు, తృతీయ స్థానంలో గజ్వేల్ పట్టణ జట్టు, నాలుగవ స్థానంలో సిద్దిపేట జట్టు నిలిచాయి. అలాగే బాలికల విభాగంలో ప్రథమ బహుమతి గజ్వేల్ రూరల్, ద్వితీయ బహుమతి తొగుట, తృతీయ బహుమతి దుబ్బాక, నాలుగవ బహుమతి మిర్‌దొడ్డి మండలం జట్లు గెలుపొందాయి.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, స్థానిక కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, పీఈటి విజయరేఖ, ఉపాధ్యాయులు బాల్‌రెడ్డి, రంజిత్, భవాని, గోవర్థన్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది ఎన్నెల్లి స్వామి, కాంగ్రెస్ నాయకులు అజ్జర్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాభివృద్ధికి కృషి చేస్తా : మాజీ చైర్మన్ బిక్షపతి

**చౌటకూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చక్రియాల్‌లో వెలిసిన శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఆలయాభివృద్దికి తన వంతు కృషి చేస్తానని బిఆర్‌ఎస్ నాయకులు, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి అన్నారు. శనివారం బిక్షపతి ఆలయాన్ని దర్శించుకుని ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

కోటిరూపాయాల విరాళాలతో నిర్మించిన ఆలయమహామండపంను బిక్షపతి పరిశీలించి ఆలయంలో పున:ప్రతిష్టించిన పురాతన పద్మనాభస్వామి, నందీశ్వరుడు, లింగం, నాగసర్పాలు, గణపతి విగ్రహాలను బిక్షపతి దర్శించుకున్నారు.ఆలయానికి పూర్వవైభవం తీసుకువచ్చేలా కృషి చేయాలని ఆలయ పాలకవర్గ బాధ్యులకు సూచించారు.

ఆలయానికి చేరుకున్న బిక్షపతిని ఆలయ కమిటి చైర్మన్ భానూరి లక్ష్మణ్, డైరెక్టర్లు అంజిరెడ్డి, సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు బక్కారెడ్డి కిష్టారెడ్డి, బిఆర్‌ఎస్‌నాయకులు శాలువాతోసత్కరించారు.



అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని దర్శించుకుంటున్న ట్రేడ్ యూనియర్ మాజీ చైర్మన్ బిక్షపతి

కార్యక్రమంలో సుల్తన్‌పూర్ మాజీ ఎంపిటిసి సభ్యులు మాణిక్ొ ఒడ్డి, బిఆర్‌ఎస్‌నాయకులుముద్దాయిపేట సతీష్‌కుమార్, కప్పాటిశ్రీనివాస్, తుంగె రాజ మల్లేశం, కోర్పోలు రవి, వడ్డె ప్రకాష్, ఆర్ మల్లేశం, మల్లారెడ్డి, నాగరాజు, అందోలు పాండు, గాజుల చెన్నయ్య పాల్గొన్నారు.

## ఏడుపాయల ఆదాయం రూ.42లక్షలు



ఏడు పాయల్లో హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ 59 రోజుల హుండీ ఆలయం 41లక్షల 96వేల 6వందల 12రూపాయలు సమకూరినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి, ఆలయ ఇఓ చంద్రశేఖర్‌లు తెలిపారు. శనివారం ఆలయ హుఉండీని రాజరాజేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో గోకుల్ షెడ్‌లో అధికారుల పర్యవేక్షణలో లెక్కింపు నిర్వహించారు. భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి సమర్పించిన బంగారు వెండి వస్తువుల మినహా నగదు రూరంలో 41లక్షల 96వవేల 6వందల 12 రూపాయలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ, మధుసూదన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌శర్మ, యాదగిరిలు పాల్గొనగా పాపన్నపేట పోలీసులు బందోబస్తును నిర్వహించారు.

## పెండింగ్ చలాన్‌లను చెల్లించాలి

-వాహన చోదకులకు ఎస్ఐ సూచన



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

**నాగల్‌గిద్ద, డిసెంబరు 21, ప్రభాతవార్త:** వాహన చోదకులు చలాన్‌లను వెంటనే చెల్లించాలని ఎస్ఐ వాహన చోదకులకు సూచించారు. శనివారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో పోలీసు సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న చలాన్‌లను చెల్లించాలని, రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలను తోలాలని సూచించారు.

## 25న భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శౌర్య యాత్ర



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్‌సింగ్

**జోగిపేట,డిసెంబర్ 21,ప్రభాతవార్త:** భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈ నెల 25న భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్‌సింగ్ తెలిపారు. శనివారంనాడు జోగిపేటలోని టిటిడి కళ్యాణమండపం ఆవరణలో నిర్వహిఇంచిన విహెచ్‌పి సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారీస్థాయిలో నిర్వహించనున్న ఈ ర్యాలీకి భజరంగ్‌దళ్ అఖిలభారత కన్వీనర్ నీరజ్ దునేరియా ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఆయన తెలిపారు. జోగిపేటలో భారీఎత్తున యువకులతో ర్యాలీ, బహిరంగసభ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మతమార్పిడి నుంచి హిందూ ధర్మాన్ని కాపాడుకునేందుకు భజరంగ్ దళ్ నిరంతరం శ్రమిస్తుందని పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు సుభాష్‌చందర్ మాట్లాడుతూ జోగిపేటలో చేపట్టబోయే త్రిశూల్‌యాత్ర ర్యాలీ మూడు నెలల క్రితమే తేదీ నిర్ణయించబడిందని, దీనికి పోలీసులు కూడా సహకరించాలని కోరారు. కాదని అడ్డంకులు సృష్టించే ప్రయత్నంచేసినా అనుకున్న ప్రకారంతమర్యాలీ కార్యక్రమం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో విహెచ్‌పి రాష్ట్ర నాయకులు పగుడాకుల బాలస్వామి, చింతల వెంకటరెడ్డి, సంఘటనాకార్యదరిన మల్లేశ్, సంగారెడ్డి జిల్లా భజరంగ్‌దళ్ కన్వీనర్ ప్రభుకుమార్, నాయకులు చిరంజీవి, సురేష్, మనోజ్‌కుమార్, కరుణాకర్, శ్రీకాంత్,మనోహర్ పాల్గొన్నారు.

## మూడేళ్లు కష్టపడితే ముప్పై యేళ్ల ఆదాయం

ఉద్యాన అధికారి బాలాజీ



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

**అక్కన్నపేట,డిసెంబరు21,ప్రభాతవార్త :** రైతులు అధిక లాభాలు వచ్చే పంటలు సాగు చేసుకోవాలని ఉద్యాన వన అధికారి బాలాజీ అన్నారు.శనివారం రోజున రోజున మండలంలోని జనగామ గ్రామంలో గల రైతు వేదికలో ఆయిల్‌ఫాం సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్‌ఫాం సాగుకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడి వివరాలను రైతులకు వివరించారు.అయితే ఈ ఆయిల్ ఫాం పంట వేసిన రైతులు మూడు సంవత్సరాల వరకు మధ్యలో ఇతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చన్నారు.నాలుగు సంవత్సరాల నుండి ఈ ఆయిల్ ఫాం దిగుబడి అవుతుందన్నారు.ఒక్క సారి ఆయిల్ ఫాం సాగు చేసుకోవచ్చని మూడేళ్లు కష్టపడితే 30ఏండ్లు దిగుబడి (ఆదాయం) వస్తుందన్నారు.ఈ పంటకు రోగాల బెడద తక్కువ అని మార్కెటింగ్ సమస్యలు కూడా లేవన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా,ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రవళితో పాటు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ టీచర్ మృతి

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 21, ప్రభాతవార్త** :రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ టీచర్ మృతి చెందిన సంఘటన శనివారం సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని తడ్కపల్లిలో చోటు చేసుకుంది. త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట పట్టణానికి చెందిన అమ్మనగారి సంజీవరెడ్డి(59) రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్‌గా పని చేస్తున్నారు. రోజు లాగే తన బైక్‌పై సిద్దిపేట నుంచి రాయపోల్ స్కూల్‌కు వెళ్తుతున్న క్రమంలో తడ్కపల్లి సబ్ స్టేషన్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న లారీ డ్రైవర్ లారీని అతివేగంగా, అ జాగ్రత్తగా నడిపి సంజీవరెడ్డి బైక్‌ను ఢీ కొట్టారు. దీంతో ఆయన తలకు తీవ్రమైన గాయలై అక్కడికక్కడే మరణించారు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

## స్వామివారికి ప్రత్యేక పూజలు


ఎస్‌పిగా పదోన్నతి పొందిన మల్లారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** సిద్ధిపేట జిల్లా అడిషనల్ డిసిపిగా పనిచేసిన సురుకంటి మల్లారెడ్డి ఎస్‌పిగా పదోన్నతి పొందడంతో శనివారం మండలకేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం, ప్రసాదం, స్వామివారి చిత్రపటాన్ని అందించారు. కార్యక్రమంలో ఆలయ ఎఈవో బుద్ది శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ఎస్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

అలాగే బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు, రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీచైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ దంపతులు డాక్టర్ దూదిమెట్ల రాజేశ్వరి యాదవ్‌లు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బిఆర్ఎస్ హయాంలో స్వామివారి ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మవిశ్వాసంతో పని చేయాలన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు జింకాల పర్వతాలు యాదవ్, ఏర్పుల మహేష్ తదితరులు ఉన్నారు.

## కురుమసంఘం నూతన కార్యవర్గం


నూతన కార్యవర్గం దృశ్యం

**చిన్నకోడూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త:** చిన్నకోడూరు మండల కురుమసంఘం అధ్యక్షులుగా రెండోసారి అక్కి సంతోష్ శనివారం నియామకమయ్యారు. ఉపాధ్యక్షులుగా కర్రె తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కుండె తిరుపతి, కార్యదర్శిగా యాద సంపత్, కోశాధికారిగా రాగుల రవి, సలహాదారులుగా పేర్ని నరసింహులు, కార్యవర్గ సభ్యులుగా సాయిల్ల వెంకటి, ఎగుర్ల కొమురయ్య, కన్నాపురంఎల్లయ్య. పిరెల్లి తిరుపతిలు నియామకమయ్యారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఎలుకపెల్లి మొండయ్య, కురుమసంఘం సభ్యులు, గ్రామ శాఖాధ్యక్షులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికసంఘం నూతన కమిటీ


నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

**సిద్ధిపేట రూరల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని ముదిరాజ్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం తెలంగాణరాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్58సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌పిడిసిఎల్ సర్కిల్ కార్యవర్గం, ట్రాన్స్‌కో రీజనల్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్‌పిడిసిఎల్ సిద్ధిపేట సర్కిల్ అధ్యక్షులుగా పి.పరశురాములు, కార్యదర్శిగా పి.కనకయ్య, ట్రాన్స్‌కో రీజనల్ కమిటీ అధ్యక్షులుగా కె.శ్రీనివాస్, రీజనల్ కార్యదర్శిగా సింగం మహేందర్, కమిటీ సభ్యులుగా ఉదయ్, కరుణాకర్‌రెడ్డి, గణేష్, ప్రసాద్, మహేష్, నవీన్, వెంకటరెడ్డి, ఖలీల్ తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణరాష్ట్ర విద్యుత్ కార్మికసంఘం హెచ్58 సీనియర్ నాయకులు పి.కరెంట్‌రావు, ఎ.శ్రీధర్‌గౌడ్, ఎం.డి.యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే వ్యక్తిగత రక్షణకు ఉపయోగం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ అభిలాష్

**కోహెడ, డిసెంబరు 21, ప్రభాతవార్త:**

నేటి కాలంలో కరాటే శిక్షణ ప్రతి ఒక్కరికి అవసరమని వ్యక్తిగతరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని ఎస్ఐ అభిలాష్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం ఉన్నతపాఠశాలలో కరాటే బెల్ట్, సర్టిఫికెట్ ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఇతర ఆటలతో పాటు కరాటే నేర్చుకోవాలని సూచించారు. గ్రామీణ మండలస్థాయిలో శిక్షణ తీసుకున్న విద్యార్థులు జిల్లాస్థాయి నుంచి జాతీయస్థాయికి ఎదగాల న్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న 22మంది విద్యార్థులకు ఎల్లో బెల్ట్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శైలజ, కరస్పాండెంట్ అంజయ్య, శిక్షకులు ప్రవీణ్‌కుమార్, వంశీ, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతిలో క్రీడాపోటీల ముగింపు

**ఘట్‌కేసర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ కొండా పూర్‌లోని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన బ్లాక్ సా ్థయి క్రీడాపోటీలు ముగిసాయి. నెహ్రూ యువకేంద్రం సహకారంతో జరిగిన పోటీల్లో జిల్లాస్థాయి 8 కళాశాలల నుంచి విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, 100మీటర్ల పరుగుపందెం వంటి విభాగాల్లో ఉత్తమ ఆట తీరును ప్రదర్శించారు. క్రీడాపోటీలను సంస్కృతి కళాశాల డైరెక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆయాపోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపాళ్ల చేతులమీదుగా ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అంద జేశారు. వాలీబాల్ బాలురవిభాగంలో కెపిఆర్ఐటి గెలుపొందగా విబిఐటి రన్నరప్‌గా నిలిచింది. కబడ్డీ బాలికలవిభాగంలో విజ్ఞాన్ ఉమెన్స్ కళాశాల విజయం సాధించగా సంస్కృతి కళాశాల రన్నరప్‌గా వచ్చింది. బ్యాట్మిం టన్ బాలురవిభాగంలో సంస్కృతి ఫార్మసీ గెలుపొందగా విబిఐటి రన్నరప్‌గా నిలిచింది. బ్యాడ్మింటన్ బాలికల విభాగంలో సంస్కృతి గెలుపొందగా విజ్ఞాన్ ఉమెన్స్ రన్నరప్‌గా నిలిచింది. 100మీటర్ల పరుగు బాలికలవిభాగంలో ప్రథమస్థానంలో సంస్కృతి, ద్వితీయస్థానంలో విజ్ఞాన్ ఉమెన్స్, 100మీటర్ల పరుగు బాలురవిభాగంలో ప్రథమస్థానంలో విబిఐటి రాగా ద్వితీయస్థానంలో కెపిఆర్ఐటి కళాశాలలు గెలుచుకున్నాయి.

## గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోండి

### ఎంపిడిఓ కార్యాలయంలో ఫిర్యాదు


గ్రామ కార్యదర్శిపై ఫిర్యాదు ఇస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, డిసెంబరు 21, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం లోని రాళ్లకత్వ గ్రామపరిధిలో సర్వేనెంబర్ 286 అసైన్ భూముల్లో గత కొన్నిరోజుల కింద లావణ్యప్రసాద్ రాజ్‌మహి కన్స్రక్షన్ వేగం ఇన్ఫ్రా యజమానులకు క్రషర్ నిర్మాణ పనులకు అనుమతులు ఇచ్చారా అని సమాచార చట్టం కింద పూర్తి వివరాలు గ్రామస్థులు గ్రామ కార్యదర్శిని అడిగితే మాదృష్టికి ఎటువంటి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోలేదు గ్రామపంచాయతీ కార్యాలయం నుండి ఎటువంటి పర్మిషన్ అనుమతులు ఇవ్వలేదని గ్రామకార్యదర్శి వ్రాతపూర్వకంగా వివరణ ఇచ్చారు. కానీ హైకోర్టులో కేసు నడుస్తున్న మహి కన్స్రక్షన్ సంస్థకి గ్రామపంచాయతీ నుండి ఎన్‌ఓసి ఇచ్చింది, ఎలా ఇచ్చావని కార్యదర్శిపై గ్రామస్థులు తీవ్రంగా మండిపడ్డారు. సమయానికి గ్రామపంచాయతీ కార్యాలయానికి రావడం లేదు. అలాగే ప్రజలసమస్యలు చెప్పుకుంటే నిర్లక్ష్యం చేస్తూ సమస్య పరిష్కరించకపోవడం లేదంటూ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామకార్యదర్శిపై గ్రామస్థులందరూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిన్నారం మండలం ఎంపిడివో కార్యాలయంలో పిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో రాళ్లకత్వ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## డ్రగ్స్, సైబర్‌నేరాలపై అవగాహన


చందాపూర్ గ్రామంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త:** డ్రగ్స్, సైబర్‌నేరాలపై అవగాహన ఉండాలని చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ అన్నారు. మండల పరిధిలోని చందాపూర్ గ్రామంలో శనివారం రాత్రి పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటిఎం పిన్ నెంబర్లు, ఓటిపి వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్‌రూల్స్ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం


గణిత దినోత్సవం జరుపుకున్న ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు

**నర్సాపూర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని నర్సాపూర్ మండలపరిధిలోని జక్కపల్లిలోగల తెలంగాణ మోడల్‌స్కూల్‌లో శనివారం గణితదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించి గణితదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీవాణి, గణిత ఉపాధ్యాయులు వెంకటరత్నం, సుయోధన రావు, శివకుమార్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ అందరి బాధ్యత

**ధారూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త:** బాలలను సంరక్షించే బాధ్యత అందరిపై ఉందని జిల్లా బాలల సంక్షేమసమితి చైర్పర్సన్ వెంకటేశం, ఎస్సై వేణుగోపాల్ గౌడ్ అన్నారు. శనివారం మండలపరిధిలోని స్టేషన్ ధారూర్ ప్రాథమిక ఉన్నతపాఠశాలలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. యువత ఆలోచనావిధానంలో మార్పు రావాలని, గ్రామంలో పిల్లలందరూ రక్షణ, సంరక్షణ పొందేవిధంగా పాఠశాలలో, గ్రామంలో చైతన్య కార్యక్రమం చేపట్టాలన్నారు. ఎస్సై మాట్లాడుతూ, 18సంవత్సరాల లోపు బాలలను వేధింపులకు గురిచేస్తే ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదుచేస్తామని హెచ్చరించారు. బాలలను గౌరవించే సమాజం కోసం కృషిచేయాలని సూచించారు. బాలలకు ఎలాంటి సమస్యలు ఉన్నా, డయల్ 100, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్‌చేసి తెలపాలన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి, ఐసిపిఎస్ ఇంచార్జ్ శ్రీకాంత్, సోషల్‌వర్కర్ వనమాల, చైల్డ్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ రాజునాయక్, మహేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శాంతాబాయి, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, పంచాయతీకార్యదర్శి రాజేష్, అంగన్వాడిటీచర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడి ఎన్నిక

**పెద్దేముల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షుడిగా తట్టెపల్లి అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పెద్దేముల్ మండలకేంద్రంలో మండల రేషన్‌డీలర్ల సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. మండల రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షుడిగా తట్టెపల్లి అంజయ్య, ఉపాధ్యాక్షుడిగా రుక్మాపూర్ రాచయ్య, ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాస్, నందు, సలహాదారులుగా వరలక్ష్మి ఉపేందర్‌లు ఎన్నికయ్యారు. నూతన రేషన్‌డీలర్ల సంఘం కార్యవర్గాన్ని మండల తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తట్టెపల్లి అంజయ్య మాట్లాడుతూ డీలర్ల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు.

## బిసి సంక్షేమసంఘం అధ్యక్షుడి నియామకం

**ఘట్‌కేసర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** జాతీయ బిసి సంక్షేమ సంఘం ఘట్‌కేసర్ మండలాధ్యక్షులుగా మెడబోయిన సంజీవ నియమితులయ్యారు. ఈమేరకు ఆసంఘం జిల్లా అధ్యక్షులు గోపు బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సంజీవ హైదరాబాద్‌లోని ఎంపి ఆర్.కృష్ణయ్యను కలిశారు. ఈసందర్భంగా కృష్ణయ్యను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. బిసి సంక్షేమ సంఘం మండలాధ్యక్షులుగా సంజీవ ముదిరాజ్‌ను నియమించి పత్రాన్ని అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడకు చెందిన సంజీవ బిసి సమస్యలపై చురుకుగా స్పందించి పనిచేస్తుండటంతో ఆయనకు మండల బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సంజీవ మాట్లాడుతూ బిసిల సమస్యలపై పోరాటం చేసేందుకు అందరితో కలిసి సమన్వయ ంతో పనిచేస్తానని తెలిపారు.

## గణిత నమూనాల ప్రదర్శన


గణిత నమూనాల ప్రదర్శనను పరిశీలిస్తున్న మండలవిద్యాధికారి యాదగిరి

**వెల్దుర్తి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** వెల్దుర్తి మండల పరిధిలోని కుకునూరు గ్రామ ఉన్నతపాఠశాలలో శనివారం జాతీయ గణితదినోత్సవం పురస్కరించుకొని గణిత నమూనాలను విద్యార్థుల చేత ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మండల విద్యాధికారి యాదగిరి పాఠశాలను సందర్శించి విద్యార్థులు తయారుచేసిన బీజగణితం, క్షేత్రమితి, ఏకగణిత నమూనాలను ఆయన పరిశీలించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతారామ్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో పోచమ్మ జాతర


పోచమ్మ జాతర ఉత్సవాలకు ముస్తాబైన పోచమ్మ ఆలయ దృశ్యం

**నర్సాపూర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో శ్రీముత్యాలమ్మ శీతలమాత పోచమ్మ జాతర ఈనెల 23 నుండి 26 వరకు నాలుగు రోజులపాటు పోచమ్మ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు పోచమ్మ జాతర ఉత్సవాల్లో బాగంగా ఈ నెల 23న సోమవారం ఆలయ పూజారి హరిప్రసాద్ శర్మ వేదమంత్రోచ్చాటనల మధ్యన అమ్మవార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, 24న మంగళవారం శ్రీపోచమ్మ కళ్యాణం, బోనాల ఊరేగింపు, 25న బుధవారం అగ్నిగుండాలు, బండ్ల ఊరేగింపు, గొర్రె పొట్టేళ్ల బండి ఊరేగింపు, కోలాట ప్రదర్శన, 26న గురువారం పాచిబండ్ల ఊరేగింపు, పోతరాజు గావుపట్టుట, శ్రీప్రసన్న కోలాట మండలిచే కోలాట ప్రదర్శన వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ పోచమ్మ జాతర ఉత్సవాలకు పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## మండల పరిషత్ విధులపై విద్యార్థులకు అవగాహన


ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాల లబ్దిదారుల గుర్తింపునకు మండలపరిషత్ కార్యాలయం కీలకంగా పనిచేస్తుందని ఎంపిడివో దామోదర్ తెలిపారు. శనివారం చిన్నశంకరంపేట ఆదర్శ పాఠశాల ఐటి విద్యార్థులకు మండల పరిషత్ కార్యాలయం విధులపై అవగాహన కల్పించారు.

## హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసన


టేక్మాల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

**టేక్మాల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై శనివారం మండలకేంద్రమైన టేక్మాల్‌లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కేంద్రమంత్రి అమిత్‌షాను పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని ఆదర్శ యువజనసంఘం కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీనాయకులు టేక్మాల్ మండల కేంద్రములో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన చిత్రపటాన్ని దగ్ధం చేశారు. అంబేడ్కర్ పేరును అవమానిస్తూ పార్లమెంట్‌లో మాట్లాడడం భారతదేశ ప్రజలను అవమానించడమేనని, కేంద్రమంత్రి అమిత్‌షా యావత్ భారతప్రజలకు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, టేక్మాల్ సొసైటీ చైర్మెన్ యశ్వంత్‌రెడ్డి, నాయకులు, పాపయ్య, నాయికోటీ భాస్కర్, చింత రవి, సుధాకర్, యంఎ సలీం, గోవిందచారి, అవినాష్, సాయిబాబా, ఆదర్శ యువజనసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అద్వితీయమైన మేధావి శ్రీనివాస రామానుజన్

**పెద్దేముల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన అద్వితీయమైన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని మండల విద్యాదికారి నర్సింగ్‌రావు అన్నారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణితదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యంఈఓ నర్సింగ్‌రావు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ విద్యార్థులందరికి ఆదర్శప్రాయమని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సునీత మాట్లాడుతూ గణితంలో ప్రతిభను పెంచుకోవడం ద్వారా భవిషత్తులో ఎన్నో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఏకాగ్రతను పెంచుకోవడంలో గణితం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రంగోలి, క్విజ్, గణితమేళాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గణిత ఉపాధ్యాయులు శ్రీధర్‌కు, రాధకు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ద్యావరి నరేందర్‌రెడ్డి, నజీర్,అనిత శిరీష, జయశ్రీ, అప్పల నాయుడు, ప్రతిభ, సవిత పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం కృషి

**ఘట్‌కేసర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రైతులసంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఘట్‌కేసర్ ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ఆచార్యఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన రైతుదినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. డైమండ్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఘట్‌కేసర్ మండల రైతుబంధుసమితి మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డితో పాటు రైతులసంఘాల సభ్యులు కలిశారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతాంగానికి అవగాహన కల్పించాలని మంత్రి తుమ్మల సూచించినట్లు తెలిపారు. ఆయన వెంట కొంతం నర్సింహ్మారెడ్డి, శ్రీనివాసరాజు, పెంటారెడ్డి తదితరులు

## దూళిమిట్ట పాఠశాలలో ఆహారదినోత్సవం

**దూళిమిట్ట, డిసెంబరు 21, ప్రభాతవార్త :** దూళిమిట్ట మండలకేంద్రం లోని ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఆహారదినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతినెల నిర్వహిస్తున్న పేరెంట్, టీచర్స్ సమావేశంలో (పిటియం)లో భాగంగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలు ఎదుగుతున్న దశలో పోషకవిలువలతో కూడిన పౌష్టికాహారము అందించడం చాలా ముఖ్యమని, శరీరానికి పిండిపదార్థములు, మాంసకృతులు, కొవ్వులు, మిటమిన్స్ అవసరమని విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. ఆయాతరగతుల విద్యార్థినీ విద్యార్థుల తల్లులు స్వయంగా తయారుచేసిన నువ్వుల కాజులడ్డు, పల్లి పట్టి, మిక్స్‌డ్ వెజిటేబుల్ రైస్, సర్వపిండి తదితర పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శించిన అనంతరం పోషకవిలువల గురించి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలుక వెంకటయ్య, కక్కెర్ల నాగరాజు, మానుక శ్రీనివాస్, వంగ శ్రీనివాస్‌రెడ్డి, ఇర్రి రాజిరెడ్డి, గొట్టిపర్తి భాస్కర్, నాగులపల్లి రాములు, నిమ్మ సురేందర్‌రెడ్డి, పిడిశెట్టి నరేష్, వెగ్గలం సతీష్, కుమార్, సుమలత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు

**నర్సాపూర్, డిసెంబరు, 21, ప్రభాతవార్త:** నర్సాపూర్ సమీపంలోని విష్ణు ఉన్నతపాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని జాతీయ గణితదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఫర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రమేష్, బివిఆర్ఐటి గణిత అధ్యాపకుడు డాక్టర్ మహేందర్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు గణితశాస్త్ర ఆవశ్యకత ప్రయోజనాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. అనంతరం గణితశాస్త్ర గొప్పతనాన్ని తెలియజేస్తూ 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు అంకెలు, గణిత గుర్తులను తెలియజేసే వివిధరకాల కృత్యాలను ప్రదర్శించారు. ఈప్రదర్శనలు పలువురిని అలరించాయి. అంతేగాక విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించి ఉత్తమప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ జామి, వైస్‌ప్రిన్సిపాల్ విశ్వనాథ్, గణిత ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈమేరకు విష్ణు ఉన్నత పాఠశాలలో ఈకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.


బూత్‌కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన కృష్ణకు నియామకపత్రం అందజేస్తున్న దయాకర్‌గౌడ్

## నూతన బిజెపి బూత్ కమిటీ

**కొల్చారం, డిసెంబరు 21, ప్రభాతవార్త:** కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామ నూతన బిజెపి బూత్‌కమిటీని మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నియమించడం జరిగింది. రాంపూర్ గ్రామ 5వ బూత్‌కమిటీ అధ్యక్షులుగా ఆకుల కృష్ణ, సెక్రటరీగా చాకలి గోపి, లబర్థి ప్రముఖ్‌గా నెల్లి కృష్ణ, మన్ కీ బాత్ ప్రముఖ్‌గా పొడిచన్‌పల్లి శేఖర్, వాట్సాప్ ప్రముఖ్‌గా దకమ్మ శేఖర్, బిఎల్‌ఎ 2 ప్రముఖ్‌గా చాకలి యాదగిరిలను నియమించడం జరిగింది. ఈకార్యక్రమంలో రాంపూర్ ఎంపిటిసి సామల మమత యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని, గొల్ల శివకుమార్, దకమ్మ రవి, కాశం వెంకట్, ఉసికె నర్సింలు, కుమ్మరి ప్రసాద్, కుమ్మరి


ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్న దృశ్యం

మల్లేశం తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక్ర పాఠశాలల్లో ఫుడ్ ఫెస్టివల్

**వెల్దుర్తి, డిసెంబరు 21, ప్రభాతవార్త:**

మాసాయిపేట మండల పరిధిలోని హకీంపేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లి దండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు న్యూట్రిషన్, విటమిన్‌ల గురించి ఫుడ్‌ఫెస్టివల్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తనతో, శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు. పాఠ శాలలో ఉన్నప్పుడు ఉపాధ్యాయుల పాత్ర విద్యార్థులపై ఎంత ఉంటుం దో, అలాగే ఇంటివద్ద ఉన్నప్పుడు తల్లిదండ్రుల పాత్ర కూడా అతి ముఖ్యమైందని, అందుకు విద్యార్థులపట్ల సరైన అవగాహన కలిగివారు చెడుమార్గాలు ఎంచుకోకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులకు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**చౌడాపూర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:**

చౌడాపూర్ మండలం కేంద్రంలోని మండలపరిషత్ ప్రాథమికపాఠశాలలో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చుకున్నారు. మండల విద్యాధికారి రామచంద్రయ్య కార్యక్రమానికి హాజరై, బహుమతులు అందజేసి, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాల లక్ష్యాలను ఎంచుకోవాలని, విద్యపట్ల ఆసక్తిని పెంచుకొని, జ్ఞాపకశక్తిని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఒకరోజు విద్యా ర్థులు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు విద్యను బోధించడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ నరసింహులు, అమ్మ ఆదర్శకమిటీ చైర్మన్ స్వప్న, పిఆర్టియు మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, యువజన సంఘాల నాయకులు అశోక్, వెంకట్, రాము, గోపాల్, అలీమ్ పాష, మణికంఠ పాల్గొన్నారు.

## విద్యార్థులు సృజనాత్మకతను ప్రదర్శించాలి

**ఘట్‌కేసర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:**

గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అందించిన ఆవిష్కరణలు ఎంతో ప్రఖ్యాతిగాంచినవని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన గణితశాస్త్ర ప్రదర్శనను ఆమె తిలకించి విద్యార్థినులతో మాట్లా డారు. భారతదేశ గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు నిర్వహించిన వివిధ గణిత, వైజ్ఞానిక నమూనాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చదువుతోపాటు తమలో దాగి ఉన్న సృజనాత్మకతను చాటాలని ఆమె సూచించారు. వివిధ అంశాలలో ఉత్తమప్రతిభ కనబరిచిన విద్యార్థులకు